# ప్రజాపాలన

బుధవారం,
అక్టోబర్ 10-2018
పేజీలు:8



## అమరావతి ప్లస్

కృష్ణా, గుంటూరు , ప్రకాశం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,విశాఖ,విజయనగరం,శ్రీకాకుళం,నెల్లూరు,కర్నూలు,కడప,చిత్తూరు,అనంతపురం


# ఇంటింటికీ కాంగ్రెస్

## అనూహ్య స్పందన -రఘువీరారెడ్డి



విజయవాడ, : మళ్లీ కాంగ్రెస్ పార్టీ రావాలని ప్రజలు భావిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి వెళితే, అందరు ఒక్క రూపాయి విరాళంగా ఇస్తున్నారని, ఎందుకంటే రాష్ట్రంలో ప్రతి కుటుంబంతో కాంగ్రెస్ పార్టీకి సంబంధం ఉందని, కాంగ్రెస్ పార్టీపై ప్రజల ఆధరాభిమానులు, వారి ప్రోత్సాహం చూస్తుంటే 2019లో కేంద్రంలో, రాష్ట్రంలో ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి పేర్కొన్నారు. ఏఐసిసి పిలుపు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్వర్యంలో ఈ రోజు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని డాబా క్లోని సెంటర్ నుంచి పైపుల్ రోడ్డు సెంటర్ వరకు ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న రఘువీరారెడ్డి స్థానిక ప్రజలతో మట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 2019లో కేంద్రంలో, రాష్ట్రంలో ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అందుకు అందరం కలిసి కష్టపడుతున్నామన్నారు.

అక్టోబర్ 2వ తేదీ నుంచి ఇంటింటా కాంగ్రెస్ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని, ఈ కార్యక్రమం దేశంలో జరుగుతుందని, రాష్ట్రంలో 44 వేల పోలింగ్‌బూత్ ప్రాంతాల్లో కూడా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులో చురుగ్గా పాల్గొంటున్నారన్నారు. తాను కూడా ఇప్పటికే ఆరు జిల్లాల్లో ఇంటింటా కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నానని, నేడు విజయవాడలోని సెంట్రల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాల్గొన్నట్లు ఆయన వివరించారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి రావాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే రాష్ట్రానికి మేలు జరిగిందన్నారు. మిగిలిన అన్ని సందర్భాల్లో నష్టం జరిగిందని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముందస్తు ఎన్నికల ప్రణాళికను



2లో

## బహుజన రాజ్యాధికార సాధనకై కృషి చేయాలి: లంక కరుణాకర్



విజయవాడ, అక్టోబర్ 9: బహుజన సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరామ్ ఆశయం అయినా "బహుజన రాజ్యాధికార" సాధన కోసం అందరూ క ృషి చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లంక కరుణాకర్ దాస్ పిలుపునిచ్చారు. మంగళవారం అరండల్ పేట అంబేద్కర్ భవన్ లో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థపక అధ్యక్షులు మన్యశ్రీ కన్షీరామ్ 12 వ వర్ధంతి మహాసభను ఘనంగా నిర్వహించారు. గొల్లపూడి నుంచి అరుణ్ అల్ పేట వరకు అధిక సంఖ్య వాహనలతో ర్యాలీ నిర్వహించారు.ఆనంతరం జరిగిన సభలో బియస్పీ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిజమైన వారసుడు మాన్యశ్రీ కాన్షీరామ్ అని అన్నారు. ఎస్సీ,ఎస్టీ బిసి మైనారిటీల సమస్య పరిష్కారం, అభివ ృద్ధి కేవలం "బహుజన రాజ్యాధికారం"తోనే సాధ్యమని నమ్మిన కాన్షీరామ్ ఆశయసాధనకు గించాలని, బిఎస్పీ నేత బెహన్ కుమారి మాయావతిని దేశ ప్రధానిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి బి ఎస్ పి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుష్పరాజ్ మాట్లాడుతూ కాన్షిరాం కలలు కన్న బహుజన రాజ్యాధికార స్థాపన కోసం బి ఎస్ పి నాయకులు కార్యకర్తలు ఆహోర్నిషలు క ృషి చేయాలని కోరారు. కాన్షీరామ్ ఆశయ సాధనకు సంబంధించిన ప్రతిజ్ఞను జిల్లా ఇన్ చార్జ్ లంక కరుణకర్ దాస్ చేయించారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి జిల్లా ప్రెసిడెంట్ కొదమ ల ప్రభుదాస్, జిల్లా ఉపాధ్యక్షులు రామక ృష్ణ, రాష్ట్ర కార్యదర్శులు కాటూరు చిట్టిబాబు జయప్రకాష్, బోసు కిరణ్ స్వామి యూనియన్ ప్రెసిడెంట్ బుజ్జి వివిధ నియోజకవర్గాల అధ్యక్ష

### ప్రతి పది రోజులకు

## ఒకసారి సిఎం సమీక్ష

**◆సమన్వయం కోసం సిఎస్ నేతృత్వంలో కమిటీ**

**◆అదిరిపోయేలా ఎఫ్1హెచ్2ఓ రేస్ పోటీలు బెజవాడలో నవంబరు 16 నుండి 18 వరకు**

**◆పర్యాటకం, జలవనరులపై ప్రత్యేక కార్యశాల ఉత్సాహభరితంగా సాంస్కృతిక కార్యక్రమాలు**



అమరావతి, ఆక్టోబరు 9 : ఎఫ్1హెచ్2ఓ పవర్‌బోట్ రేసింగ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీల నిర్వహణకు ప్రత్యేకంగా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు నిర్ణయించారు. పర్యాటకం, జలవనరులు, పురపాలక, మత్స్య, ఆంతరంగిక శాఖ మంత్రులు ఈ ఉపసంఘంలో సభ్యులుగా ఉండనున్నారు. నవంబరు 16 నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఎఫ్1హెచ్2ఓ పవర్ బోట్ రేసింగ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీలకు చేస్తున్న ఏర్పాట్లపై 30 శాఖల అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమవారం రాత్రి, మంగళవారం మధ్యాహ్నం రెండు విడతలుగా సచివాలయంలోని తన

2లో

# విద్యాశాఖ ఆదేశాలు బేఖాతరు యథావిధిగా కొన్ని ప్రైవేటుపాఠశాలలు కొనసాగింపు

నందిగామ9అక్టోబర్.ప్రజాపాలన:ప్రభుత్వం దసరా సెలవులుఈనెల9 నుండి21వరకు అని జిఓలు ప్రకటించినాకొన్ని ప్రవేటు పాఠ శాలలు యధావిధిగా కొనసాగిస్తున్నారు.ప్రభుత్వ జీ.ఓ.లంటే వారికీ లెక్కేలేదన్నది పాఠశాలల కొనసాగింపే ప్రత్యక్ష నిదర్శనం. ప్రభుత్వ ఆదేశాలతో మాకేంటి పని అన్న ట్లు కొన్ని పాఠశాలలు పేరెంట్స్ మీటింగ్ పరీక్షలు పేరుతో ఈ రోజు కూడా పాఠశా లలను యధాతథంగా కొనసాగిస్తున్నారు. దీనిపై కొందరు విద్యార్థులు తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేస్తున్నారు.సెలవు రోజులలో పాఠ శాలలు తెరిచిన యెడల కఠిన చర్యలు తీ సుకుంటామన్న విద్యాశాఖ అధికారులు ఏ మీ చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# టాటా ట్రస్ట్ సహకారంతో టెలిమెడిసిన్ సెంటర్ ప్రారంభం



కంచికచర్ల9అక్టోబర్.ప్రజాపాలన:కంచికచర్ల మండలం కంచికచర్ల నందు పార్లమెంట్ స భ్యుల నిధులతో ఏర్పాటు చేసిన కమ్యూ నిటీ హాల్, టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన టెలిమెడిసిన్ సెంటర్ మరియు 3 అంగన్వాడీ కేంద్రాలను విజయవాడ పా ర్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని), శాసన సభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య లు ప్రారంభోత్సవం గావించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం చాల అభినం దనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీ సీ కోగంటి బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ న న్నపనేని లక్ష్మీనారాయణ,నన్నపనేని నర సింహారావు, సర్పంచ్ గద్దె ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు అల్లాడి కోటేశ్వరరావు, రొంపిచర్ల శ్యాం,శేషం మాలతీ,మాదాసు సురేష్ , పార్టీ నాయకులూ, అధికారులు తదితరుల పా ల్గొన్నారు.

# కేసీ కెనాల్ కాలవలో పడి వ్యక్తి దుర్మరణం



ప్రజా పాలన చల్లపల్లి అక్టోబర్ 9 చల్లపల్లి మండలం నడకుదురు కేసీ కెనాల్ కాలవలో పడి వ్యక్తి దుర్మరణం బొమ్మిడి రాఘవేంద్ర రావుమెకానికల్ ఇంజనీర్ చదివి ఈ మధ్య కాలంలోనే జియో కంపెనీలో జాబ్ రాగా గుజరాత్ లో జాబ్ చేస్తూ దసరా సెలవులకు తన సొంతూరు నడకుదురు రావడం జరిగింది ఈ సందర్భంలోనే ప్రమాదవశాత్తు ఈరోజు ఉదయం 7 గంటల సమయంలో కాలు జారి కాలవలో జారి పడటంతో కాలువ నిండుగా ప్రవహించడంతో నీటిలో మునిగి మరణించడం జరిగింది సమాచారం అందుకున్న సంబంధిత అధికారులు బాడీని వెతికే పనిలో నిమగ్నమయ్యారు రాఘవేంద్ర తండ్రి బొమ్మిడి కుమారస్వామి చాపలు అమ్ముకొని జీవిస్తారు ఈ సంఘటనతో నడకుదురు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# పాము కాటుకు గురై వ్యక్తి మరణం



ప్రజాపాలన : చల్లపల్లి మండలం అక్టోబర్ 9 చిట్టూర్పు గ్రామానికి చెందిన వేజెండ్ల భోగేశ్వర రావు వయసు 55 సంవత్సరాలు పొలం పనులకు వెళ్లి న భోగేశ్వర రావు ను పొలంలోనే పాము కరవడంతో స్థానికులు చల్లపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మరణించడం జరిగింది.

# ప్రతి పది రోజులకు ఒకసారి సిఎం సమీక్ష

**(మొదటి పేజీ తరువాయి):**కార్యాలయంలో సమీక్షించారు. రెండు రోజుల పాటు జరిగిన సమీక్షా సమావేశాలలో సిఎం మాట్లాడుతూ ఎఫ్1 హెచ్2ఓ పవర్‌బోట్ రేసింగ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ నిర్వహణ ద్వారా ప్రపంచం ద ృష్టిని అమరావతి వైపు ఆకర్షింప చేయాలన్నారు. ఇందుకోసం ప్రతి పది రోజులకు ఒకసారి తాను సమావేశం అవుతానన్నారు. సమావేశంలో తొలుత ఎఫ్1 హెచ్2ఓ పవర్ బోటు రేసింగ్‌కు చేస్తున్న ఏర్పాట్లపై పర్యాటక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ముఖ్యమంత్రికి నివేదిక సమర్పించారు.

విజయవాడ ప్రకాశం జలాశయం వేదికగా నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో అంతర్జాతీయ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని, అమరావతిలో జరిగే పోటీల్లో 10 బ ృందాలకు గాను ఒక్కో జట్టు నుంచి 50 సభ్యులు చొప్పున 500 మంది జల క్రీడాకారులు వస్తున్నట్టు తెలిపారు. ఎక్కువ మంది ప్రజలు పోటీలను వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నామని, ఒకేసారి లక్షమంది కూర్చొని వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నామని, వీఐపీ, వీవీఐపీ, జట్టు సభ్యులు, జట్టుతో వచ్చిన వారు, మీడియా ఇలా ఎవరికి వారికి ప్రత్యేక గ్యాలరీలు ఉంటాయని తెలిపారు. విజయవాడ, గుంటూరు నగరాలలో ఉన్న హొటళ్లలో 4,500 గదులను బుకింగ్ చేసి వుంచామన్నారు. ఎఫ్1హెచ్2ఓ ఛాంపియన్‌షిప్ ప్రాధాన్యాన్ని వివరిస్తూ విద్యాసంస్థలలో పోటీలు నిర్వహించనున్నామని మీనా వివరించారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పలు సూచనలు చేస్తూ ఏపీలో జల వనరులకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని ప్రపంచానికి చాటేలా ఎఫ్1హెచ్2ఓ పవర్‌బోట్ ఛాంపియన్‌షిప్ పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వీకరించాలన్నారు. నూతన రాజధాని అమరావతిలో నిర్వహిస్తున్న మొట్ట మొదటి ప్రపంచస్థాయి జల క్రీడల పోటీలను అంతా మెచ్చేలా ఘనంగా నిర్వహించాలని చెప్పారు.క ృష్ణా, గోదావరి పుష్కరాల సమయంలో అంచనాలకు మించి జనం వచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ, రెండు, మూడు లక్షల మంది వచ్చినా సరిపోయేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. దేశ విదేశాల నుంచి వచ్చే అతిథులు, క్రీడాకారులు, పత్రికారంగానికి చెందిన వారికి తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈరోజు నుంచి ప్రతి ఒక్క రోజూ విలువైనదేనని, పోటీలకు చేస్తున్న ఏర్పాట్లపై నిశిత పర్యవేక్షణ జరపాలని చెప్పారు. ముఖ్యంగా యువత, విద్యార్థులను భాగస్వామ్యం చేసేలా ప్రణాళిక సిద్ధం చేయాలని సిఎం స్పష్టం చేసారు. జల వనరులే రాష్ట్రానికి వరం, జల వనరులకు ఎందుకు ప్రాధాన్యం ఇవ్వాలి అన్న అంశాలను ప్రతి ఒక్కరికీ అర్థం అయ్యేలా చూస్తూ పోటీలకు అనుబంధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అంతర్జాతీయ క్రీడాకారులతో పాటు, పోటీలు తిలకించేందుకు వచ్చే ప్రతి ఒక్కరికీ అర్థం అయ్యేలా మన ఘనమైన వారసత్వ గొప్పతనాన్ని ప్రతిబింబింపచేస్తూ సాంస్క ృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. జలవనరులు, పర్యాటక ప్రాధాన్యం గురించి విద్యార్థులకు అవగతం అయ్యేలా వివిధ పోటీలు పెట్టాలని, మూడు రోజుల పాటు కార్యగోష్టి నిర్వహించాలని తెలిపారు.విజయవాడ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమీషనర్ నివాస్‌ను అదేశించారు. సమావేశానికి ఆరోగ్య శాఖ కార్యదర్శి హాజరు కాకపోవటం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. నదిని పూర్తి స్థాయిలో పరిశుభ్రంగా ఉంచాలని జలవనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఆదేశించారు. పోటీల నిర్వహణకు సంబంధించి స్థానిక భాగస్వామిగా వ్యవహరిస్తున్న మాలక్ష్మి గ్రూప్ ఛైర్మన్ హరిశ్చంద్ర ప్రసాద్, సిఇఓ మండవ సందీప్ మాట్లాడుతూ ఈ పోటీల కోసం ప్రత్యేకంగా సిద్ధం చేసిన అమరావతి టీమ్ మంచి శుభారంభాన్ని ఇచ్చిందని, ఇటీవల చైనాలో ముగిసిన పోటీలలో త ృతీయ స్థానాన్ని పొందగలిగామన్నారు. అమరావతిలో పోటీల నిర్వహణ తదుపరి అబుదాబిలో పోటీలు జరగనున్నాయన్నారు. సమావేశంలో ముఖ్యమంత్రి కార్యదర్శి గిరిజా శంకర్, పర్యాటక సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హిమాంశు శుక్లా సాంస్క ృతిక శాఖ సంచాలకులు డాక్టర్ విజయభాస్కర్, శిల్పారామం ప్రత్యేక అధికారి జయరాజ్ పాల్గొన్నారు.పర్యాటక రంగం పరంగా సంవత్సరాల తరబడి ముందంజలో ఉన్న కేరళ, రాజస్థాన్‌లను పక్కన పెట్టి సమీక ృత పర్యాటక అభివ ృద్ధిలో ప్రథమ స్థానాన్ని ఆంధ్రప్రదేశ్ ఇవ్వటం సంతోషదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 'ఉత్తమ జాతీయ పర్యాటక' పురస్కారం దక్కిందని పర్యాటక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకురాగా మున్ముందు ఏపీ ప్రపంచ పర్యాటకులకు గమ్యస్థానంగా మారాలన్న ఆకాంక్షను సిఎం వెలిబుచ్చారు. ఏపీలో అనేక పర్యాటక విశేషాలు ఉన్నాయని, సేవారంగంలో వ ృద్ధి గమనానికి పర్యాటకమే ప్రధాన ఇంధనమని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు. పర్యాటక అభివ ృద్ధికి వేగవంతమైన క ృషి అవసరమన్నారు. సమావేశంలో ఎఫ్1హెచ్2ఓ పతాకాన్ని, క్రీడాకారులు ఉపయోగించే టీ షర్ట్‌ను సిఎం ఆవిష్కరించారు.

# రాష్ట్రంలో మోసపూరిత పాలన: వైసిపి



గుంటూరు : రాష్ట్రంలో మోసపూరిత పాలన సాగుతోందని వైసిపి ఆరోపించింది. గుంటూరు పట్టాభిపురం రోడ్డు లోని జిల్లా వైసిపి కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి శ్యాం ముఖర్జీ మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వచ్చే ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలను దెబ్బ తీయాలని కుట్ర పన్నుతున్నారన్నారు. ఈ కుట్రలను తిప్పి కొట్టేందుకు వైసిపి శ్రేణులంతా కసిగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మరోసారి టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. వర్షాలు కురవు.. వ్యవసాయ పనులు జరగవు. రైతుల్తో పాటు అన్ని వర్గాలు తీవ్ర సంక్షోభంలో కూరుకుని పోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు దరి చేరడం లేదన్నారు. గ ృహ నిర్మాణం, పెన్షన్లు, అన్న క్యాంటీన్లు ఇలా అన్ని పేదలకు అందడం లేదు. ఇసుక , మైనింగ్ మాఫియా రాజ్యమేలుతున్నారు. గుంటూరు లో కన్నా ను గెలిపించేందుకు అభ్యర్థిని మార్చారంటూ టిడిపి చేస్తున్న హంగామా చూస్తుంటే జనం నవ్వుతున్నారు. క్యాబినెట్ సమావేశంలో కేవలం దీనిపై గంటన్నర సేపు చర్చ జరిగిందంటే టిడిపి పరిస్తితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. ఏసురత్నం బలమైన వ్యక్తి కావడం తో టీడీపీ కి చమటలు పడుతున్నాయని ఆయన అన్నారు. ఇలాంటి చౌకబారు ప్రకటనలు చేస్తే టిడిపి బజారుపాలు కావడం ఖాయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపారస్తులపై ఆదాయ పన్ను శాఖ అధికారులు దాడులు చేస్తే టిడిపి నేతలు గగ్గోలు పెట్టడం సిగ్గుచేటన్నారు. ఐటి దాడులు చేయించింది వైసిపి నని పని గట్టుకుని ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో ఏ చిన్న సమస్య వచ్చినా వైసీపీకి అంటగట్టడం టిడిపికి అలవాటుగా మారింది. నాలుగేళ్ళ నుంచి ఇలాంటి తప్పుడు ప్రచారం చేసి లబ్ది పొందారు. ఇప్పుడు టిడిపి ఏది చెప్పిన జనం నమ్మే పరిస్థితి లో లేరని ఆయన గుర్తుచేశారు. జిల్లాలో మారుతున్న రాజకీయ పరిణామాలు చూసి టిడిపి కి నిద్ర పట్టడం లేదన్నారు. బిసి లపై ఎక్కడ లేనంత ప్రేమను వోలకబోస్తున్నారు. మీకు రోజులు దగ్గర పడ్డాయి. రాబోయే రోజుల్లో టిడిపి ఈ జిల్లాలో కనిపించదని ఆయన అన్నారు. అన్ని వర్గాలకు వైసిపి సముచిత స్థానం కల్పిస్తుంది . చట్ట సభల్లో అందరికి ప్రాతినిధ్యం కల్పించాలన్న ఉద్దేశ్యంతో మంచి ఆలోచన తో మా నాయకుడు శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు ముందుకు వెళుతున్నారని ఆయన గుర్తుచేశారు. నవ రత్నాలు పథకాలు ప్రతి పేదవాడి గుండె చప్పుడని ఆయన అన్నారు. ఈ పథకాల వల పేద వారి జీవితాల్లో వెలుగులు నింపుతాయని ఆయన అన్నారు. ముఖ్యంగా ఫీజు రియంబర్స్మెంటు వల్ల పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ఎన్నికల ముందు ప్రజలకు ఏదైతే హామీలు ఇచ్చారో వాటిని తు చ తప్పకుండా నెరవేరుస్తారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాకొద్దని మాకు జగన్ గారి నాయకత్వం కావాలని ఆయన స్పష్టంచేశారు. ఈ సమావేశంలో వైసిపి సీనియర్ నేతలు అత్తోట జోసెఫ్, శిఖా బెనర్జీ, బండారు సాయి బాబు, అంగడి శ్రీను, పచాల ఆనంద్, కాశీ విశ్వనాదం పాల్గొన్నారు

# ఘనంగా కాన్షీరామ్ వర్థంతి వేడుకలు

ప్రజాపాలన-యర్రగొండపాలెం బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మన్యశ్రీ కాన్షీరామ్ 12వ వర్థంతి వేడుకలు పీపుల్స్ యాక్షన్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్లో ఘనంగా జరిగాయి. ముందుగా కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జరిగిన సభకు పీపుల్స్ యాక్షన్ ఫోరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చేదూరి సుబ్బయ్య అధ్యక్షత వహించారు. ఆ సంధర్భంగా విసికె పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తూమాటి అచ్చయ్య మాట్లాడుతూ బహుజనులు ఐక్యమై భారదేశాన్ని పాలించడమే అంతిమ లక్ష్యమని కాన్షీరామ్ బహుజనులకు పిలుపునిచ్చారని తెలిపారు. అంతేకాకుండా దేశంలో 50 శాతం బీసీలకు చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు తీసుకువచ్చేందుకు విశేషంగా కృషి చేశారని తెలిపారు. పార్లమెంట్‌లో రిజర్వేషన్ల బిల్లు పెట్టడం కోసం నాటి ప్రధాని విపి సింగ్ ప్రభుత్వంపై వత్తిడి తెచ్చారని గుర్తు చేశారు.

# చీమలకూ ఉందొక చిట్టి భాష!



చీమలకు బోలెడు తెలివితేటలు... ఒకదానికొకటి సమాచారం పంచుకుంటాయి... ముచ్చట్లు చెప్పుకుంటాయి... ఎలా? అదే తెలిసింది కొత్తగా! ఈసారి చీమలు కనిపిస్తే జాగ్రత్తగా గమనించండి. ఎదురెదురుగా వచ్చే రెండు చీమలు ఆగిపోయి ఉన్నాయంటే అవి మాట్లాడుకుంటున్నాయని అర్థం చేసుకోండి. చీమలు ఒక ప్రత్యేకమైన పద్ధతి ద్వారా మాట్లాడుకుంటాయని కొత్తగా తేలింది. ఆ పద్ధతేంటో తెలుసుకుందాం.

– చీమలు కూడా మనలాగే నోటితో మాట్లాడుకుంటాయిట. అవునా అని ఆశ్చర్యపోకండి. ఎందుకంటే వీటి భాష మాటలతో కాదు. రసాయనాలతో. అంటే చీమల భాష ఓ రసాయనిక భాష అనుకోవచ్చు. ఒక చీమ మరో చీమతో నోటిలోని ద్రవాలను పంచుకోవడం వల్ల బోలెడు విషయాలు చెప్పుకుంటుంది. ఇలా నోట్లోని ద్రవాల్ని మార్పిడి చేసుకోవడాన్ని 'ట్రోఫాలాక్సిస్' అని అంటారు.

– ఈ పద్ధతితో నోటిలోని ఈ ద్రవాల వాసనల్ని బట్టి ఒకే పుట్టలో ఉండే తోటి చీమలు ఏవో గుర్తుపట్టడం, కాలనీలు ఏర్పాటు చేసుకోవడంలో నిర్ణయం తీసుకోవడం, పుట్టల్ని ఎలా మెరుగుపరుచుకోవచ్చో వంటి ముచ్చట్లు చెప్పుకుంటాయిట. అంటే ఈ ప్రత్యేక ద్రవాల్నే చీమలు సమాచార సాధనంగా వాడుకుంటాయన్నమాట.

– ఈ ద్రవాల్లో ప్రోటీన్లు, ప్రత్యేకమైన జువెనిల్ అనే హార్మోను, చిన్న చిన్న మాలెక్యూల్స్, ఇతర రసాయనాలు ఉంటాయిట. వీటి ద్వారా లార్వా చీమల పెరుగుదలకు కావాల్సిన పోషణ అందుతుంది.

–స్విట్జర్లాండ్‌లోని లోజాన్ విశ్వవిద్యాలయానికి చెందిన కొంతమంది శాస్త్రవేత్తలు ఫ్లోరిడా కార్పెంటర్ చీమలపై చేసిన ఓ పరిశోధనలో ఈ సంగతులన్నీ బయటపడ్డాయి.

– ఇతర జీవుల్లోనూ లాలాజలం ద్వారా ఈ రకమైన కమ్యూనికేషన్ ఉండే అవకాశం ఉండొచ్చని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

# చిన్ని

## రూ. 60కే విమానం ఎక్కొచ్చు



**పిల్లలూ ఎప్పుడైనా విమానం ఎక్కారా? విమానమా? అమ్మో చాలా డబ్బులవుతాయి. మా అమ్మావాళ్లు ఇవ్వరు. అడిగితే మనం మధ్యతరగతి వాళ్లం మనం విమానాన్ని కింది నుంచే చూడగలం అంటుంటారు. మరి నేనెలా ఎక్కగలను అని బాధపడుతున్నారా?**

ఇక మీదట అలాంటి దిగులేం అవసరం లేదు. కేవలం 60 రూపాయలు మీ దగ్గర ఉంటే..! మీరూ విమానం ఎక్కేయచ్చు తెలుసా? నమ్మకం కుదరటం లేదా? ఢిల్లీ నగరంలోని దేశీయ విమానాశ్రయం దగ్గర్లోనే చాలామంది పిల్లలు వచ్చి విమానం ఎక్కుతుంటారు. ఈ విమానాన్ని హర్యానాలోని కసన గ్రామానికి చెందిన బహదూర్‌గుప్తా అనే ఒక రిటైర్డ్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజినీరు కొనుగోలు చేశారు. విమానం కొనటం ఏమిటి? అనుకుంటున్నారా? ఆయన రిటైరయ్యాక వచ్చిన డబ్బుతో విమానాన్ని కొన్నారు. అంత డబ్బెందుకు వృథా చేశారు అనుకుంటున్నారా? దానికి ఒక కారణం ఉంది. ఆయన ఉద్యోగంలో ఉన్నప్పుడు సొంతూరికి అప్పుడప్పుడు వెళ్లేవారు. అప్పుడు ఆ ఊరిలో అందరూ విమాన ప్రయాణం గురించి ఆసక్తిగా అడుగుతుండేవారు. అయ్యో నేను వారికి విమానాన్ని చూపలేకపోయానే అని ఆయన ఎప్పుడూ బాధపడేవారు. అప్పుడే ఆయనకు విమానాన్ని కొనుగోలు చేయాలనే ఆలోచన వచ్చింది. 2003లో ఉద్యోగవిరమణ తర్వాత ఒక పాత ఎయిర్‌బస్‌ను కొన్నారు. దానికి చిన్నపాటి మరమ్మ తులు చేయించి, పేదపిల్లలకు అందుబాటులో ఉంచాలను కున్నారు. ఇందులో టిక్కెట్ రూ.60 మాత్రమే. అదీ కొనలేని పేద పిల్లలకు ఉచితంగానే విమానం ఎక్కేయొచ్చు. ఆ విధంగా వారు విమానం ఎక్కిన అనుభూతిని కలుగజేయాలి అనుకున్నారు. ఇక్కడంతా విమానాశ్రయంలో ఏవిధంగా రూల్స్ ఉంటాయో! అలాగే ఉంటాయి. ముందుగా బోర్డింగు పాసులు తీసుకునే దగ్గర్నుంచి ఎయిర్‌హోస్టెస్ విమానంలో బయలుదేరేముందు చెప్పే జాగ్రత్తలు, చిరుతిండ్లు అన్నీ కూడా నిజమైన విమానంలో ప్రయా ణించేవారికున్నట్టే ఉంటాయి. విమానం లోపల ఉండే భాగాలతోపాటు పైలెట్లు ఉండే చోటుకు వెళ్లి చూడొచ్చు.



## దొంగ ఎవరు?

అక్బర్ బాద్ షా రాజ్యంలో ఒక ధనవంతుడు ఉండేవాడు. అతని పనివాడు ఒక రోజు దొంగతనం చేసి, నగలు, రొక్కం తీసుకుని పారిపోయాడు.కొన్ని రోజులఎతితీఎజీశ్రీ ఎవష్ట్రవజీటతినిణ బిష్ట్రతివ-టయ్యాక, ఒక సారి ధనవంతుడు బజారులో తన పనివాడిని తిరుగుతూ చూసాడు. ఆ పనివాడు కూడ ధనవంతుడిని చూసాడు. యెక్కడా పారిపోవడానికి దారిలేదని గ్రహించి, వెంటనే ఆ ధనవంతుడిని గట్టిగా పట్టేసుకున్నాడు.

"దుర్మార్గుడా! దొరికావు! ఇప్పుడెలా పారిపోతావు? దొంగతనం చేస్తే వదిలేస్తాను అనుకున్నావా? నా నగలు, రొక్కం తిరిగి ఇవ్వు!" అని అరవడం మొదలుపెట్టాడు.

ధనవంతుడు నిర్ఘాంత పోయాడు. "నేను దొంగతనం చేయడం యేమిటి, వెంటనే నా సొమ్ము నాకు ఇవ్వకపోతే నిన్ను రాజ భటులకు పట్టిస్తాను!" అని గొడవపడ సాగాడు.

బజారులోని కొందరు పెద్దమనుషులు ఇద్దరిని బీర్బల్ దగ్గరకి న్యాయం కోసం తీసుకు వెళ్ళారు.

బీర్బల్ యెదురుకుండా ఇద్దరు వారి వారి కథలను మళ్ళి చెప్పారు.

బీర్బల్ వెంటనే ఒక భటుడిని పిలిచి, "ఇద్దరిని ఒక కిటికీ దగ్గిరకి తీసుకెళ్ళి అందులోంచి తలలను బయట పెట్టమను" అన్నాడు.

ఇద్దరు కిటికి బయట తలలు పెట్టాక, బీర్బల్, "ఇప్పుడు పనివాడి తల నరికేయి!" అని ఆదేశించాడు.

ఈ మాట వినంగానే అసలు పనివాడు ఖంగారుగా తన తల లోపలకు లాగేసాడు. ఇలా బయటపడిపోయాడు.

### దారులు వెతకండి!



### రంగులు అద్దండి



# త్రిపురాంతక క్షేత్రంలో నేటినుండి శరన్నవరాత్రి ఉత్సవాలు

- శరన్నవరాత్రి ఉత్సవాలకు సిద్దమైన త్రిపురాంతక క్షేత్రం
- వివిధ అవతారాలల్లో దర్శనమివ్వనున్న అమ్మవారు
- నిత్యం సాంస్కృతిక కార్యక్రమాలు





త్రిపురాంతకం:అక్టోబరు9(ప్రజాపాలన)బారత దేశంలో హిందువులు జరుపుకునే పండగలల్లో దసరా పండుగ ఒకటి ఈ పండుగ సందర్భంగా నవరాత్రుల ఉత్సవాలల్లో అమ్మ వారిని వివిధ రూపాల్లో అలంకరణ చేస్తారు.

త్రిపురాంతకం మండలం లో శ్రీ బాల త్రిపుర సుందరి దేవి ఆలయం లో ఈ రోజు నుంచి అనగ బుధవారం 10 తేదీనుండి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారి గురించి కొంత తెలుసుకుందాం.

త్రిపురాంతకం బాల త్రిపుర సుందరీ దేవి, పార్వతీ సహిత త్రిపురాంతకేశ్వరుల నివాస భూమి త్రిపురాంతకం. స్వామి వారు కొండ ఎగువన ఉంటారు. అమ్మ వారు కొండ దిగువ భాగాన ఉండి భక్తులను కటాక్షిస్తారు%ా%అమ్మ వారు చిదగ్ని గుండం నుండి ఆవిర్భవించారు.జపమాల పుస్తకాన్ని

ధరించి శ్వేతకమలాన్ని అధిష్టించి అమ్మవారు చిన్న రూపంలో దర్శనమిస్తారు. అమ్మవారిని దర్శించినంతనే దేవీ ఉపాసన సిద్ధి లభిస్తుంది. ప్రశాంతతకు మారుపేరుగా, ప్రక ృతి అందాలకు నెలవుగా మారిన ఈ పుణ్యక్షేత్రం శ్రీశైల క్షేత్రానికి తూర్పు ద్వారంగా విరాజిల్లుతుంది.

శివుడు కొలువు దీరిన అతి పురాతన ప్రదేశం ఈ త్రిపురాంతకం. శ్రీశైలం కంటే అతి పురాతనమైన మహా శైవ ధామం. పరమశివుడు శ్రీశైలం వెళుతూ ఇచ్చట నడయాడాడు. అందుకే త్రిపురాంతకం శ్రీశైలానికి ప్రధాన ద్వారం అయింది.అమ్మ వారి గర్భాలయం, పంచముఖ స్వయంభుజాల లింగం,మేరు చక్రం మధ్యగల జలలింగం పై, అభిషేకం చేయబడ్డ జలం భూ చక్రపీఠము గుండా క్రిందకు జారి పాతాళచక్రము మధ్య రాసాలింగం పై పడటం ఒక అద్భుత ద ృశ్యం ఇది చూసి తీరాలి.

స్వామి వారు శ్రీ చక్ర ఆకార నిర్మిత ఆలయంలో దర్శనమిస్తారు.ఆకాశం నుండి చూస్తే శ్రీ చక్ర ఆకారం స్పష్టంగా కనబడుతుంది.ఈ పుణ్య క్షేత్ర అభివ ృద్ధికి చోళ,రాష్ట్ర కూట,విజయనగర సామ్రాజ్య దీశులు విశిష్ట క ృషి చేశారు. గర్భాలయానికి ఆగ్నేయదిశలో నాగారేశ్వరస్వామి, దక్షిణ భాగంలో అపరాధేశ్వరస్వామి ఉన్నారు. కాశీ, ఉజ్జయిని తరువాత అమ్మవారికి ఇష్టమైన కదంబ వ ృక్షాలు ఉన్న ఆలయం. ఈ కదంబ వ ృక్షాలు కాశీలో తప్ప మరెక్కడా కనపడవు.

నైరుతి దిశలో ఆగస్త్యమహార్షి చే నిర్మించబడిన ఒక బిల మార్గం ఉంది. ఈ బిలము గుండా మునులు, తాపసులు, కాశీ,రామేశ్వరం, శ్రీశైలంకు ప్రయాణించే వారని ప్రతీతి.కానీ అది ప్రస్తుతం రాళ్లతో, విరిగిపోయిన దూలములతొ మూసుకుపోయి ఉంది. ఆలయానికి చుట్టూ కోటికి పైగా శివలింగాలు, శతాధిక జలాశయాలు ఉన్నాయని పూర్వీకులు చెబుతారు%ా

%ప్రతి పౌర్ణమి రాత్రి కొన్ని వందల మంది భక్తులు ఇక్కడ నిద్ర చేసి వేకువజామునే అమ్మవారిని దర్శించుకొని అమ్మ వారి క ృప కి పాత్రులవుతారు

పదవ తేదీనుండి పద్దెనిమిదవ తేదీ వరకు జరిగే నవరాత్రుల ఉత్సవాలల్లో అమ్మ వారు వివిధ అలంకరణ లో దర్శనమివ్వనుంది.10 వ తేదీన బాల త్రిపుర సుందరి దేవి అలంకరణ, పల్లకి సేవ ,పద్మవాహనం ,11 వ తేదీన బ్రహ్మ చారిణీ అలంకరణ ,హంస వాహనం,12 వ తేదీన చంద్రఘంట అలంకరణ, వ్యాఘ్ర వాహనం,13 వ తేదీన కుష్మాండదుర్గ అలంకరణ, శేష వాహనం, 14 వ తేదీన స్కందమాత,అలంకరణ, మయూర వాహనం, 15 వ తేదీన కాత్యాయని,అలంకరణ, అశ్వ వాహనం, 16 వ తేదీన, కాలారాత్రి,అలంకరణ, గజ వాహనం, 17 వ తేదీన మహదుర్గ అలంకరణ, నంది వాహనం, 18 వ తేదీన రాజరాజేశ్వరీ అలంకరణ, సింహ వాహనం లో అమ్మ వారు దర్శనమివ్వనుంది. కావున బక్తులు, ప్రజలు, అమ్మ వారి ని దర్శించుకుని నవరాత్రుల ఉత్సవాలను జయప్రదం చేయాలని పాలకవర్గ చైర్మన్ గోళ్ల వెంకట సుబ్బారావు, ధర్మ కర్తల మండలి సభ్యులు తెలిపారు.

## బీసీలకు సమానంగా సీట్లు కేటాయించే వారికే మా మద్దతు



బాపట్ల(ప్రజాపాలన) : వచ్చే ఎన్నికల్లో బీసీలకు సమానంగా అసెంబ్లీ స్థానాలు కేటాయించే వారికే తమ మద్దతు ప్రకటిస్తామని రాష్ట్ర బీసీ సంఘాల సమైక్య కమిటీ అధ్యక్షుడు ఉప్పాల మురళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిలురోడ్డు వద్ద గల బీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సగానికి పైగా ఉన్న బీసీలు ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు, బీసీలకు కనీసం నామినేట్ పదవి కూడా పూర్తి స్థాయిలో కేటాయించకపోవడం చాలా దారుణమన్నారు. అదే విధంగా చైర్మన్ కు ఒక ఓటు కౌన్సిలర్ కు ఒక ఓటు చేపట్టినప్పుడే ఆ పార్టీలకు విలువని చెప్పారు. దయచేసి సగానికి పైగా ఉన్న బీసీల మనోభావాలు దెబ్బతినకుండా స్వచ్ఛందమైన సేవ చేసే వారికి సీటు కేటాయించాలని చెప్పారు. అలా జరగని పక్షంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సత్తా చూపడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో గవిని సుధాకర్, దుంపల పెద వెంకటేశ్వర్లు, రామకోటయ్య, చంద్రమౌళి, విరమల్లు చెన్నారావు, పులివర్తి శ్రీనివాసరావు, అంకిపల్లి సాంబయ్య, మాల్యాద్రి రావు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలు నివారణకు పోలీస్ వారికి సహకరించండి



బాపట్ల(ప్రజాపాలన) : దసరా సెలవలు ద ృష్ట్యా ఊర్లకు వెళ్లేవారు దొంగ తనాల నివారణకు పోలీస్ వారికి సహకరించాలని అర్బన్ సిఐ వినయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా టౌన్ పీఎస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎల్.హెచ్.ఎం.ఎస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. మీరు ఊర్లకు వెళ్ళేటట్లైతే ఆ యాప్ లో మీ వివరాలు నమోదు చేసుకొంటే మేము మీ గ ృహానికి కెమెరాలు అమర్చి దొంగతనాలు జరగకుండా చూస్తామన్నారు. ఇప్పటివరకు 4557 మంది ఈ యాప్ డౌన్లోడ్ చేసుకున్నారని తెలిపారు. మేము అమర్చే కెమెరాలకి ఎటువంటి రుసుము తీసుకోబడదన్నారు. ఈ కెమెరాలు మీ ఇంటిలో అమర్చడం వలన ఎవరైనా మీ ఇంటిలో ప్రవేశిస్తే వెంటనే అలారం ద్వారా మాకు తెలుస్తుందన్నారు. మేము వెంటనే స్పందించి దొంగతనం జరగకుండా చేస్తామన్నారు.

# కాన్షీరాం జయంతి వేడుకలు

విజయవాడ,అక్టోబరు9:రాజకీయ పునర్నిర్మాణం లేకుండా ఎటువంటి సాంస్కృతిక పునర్నిర్మాణం సాధ్యంకాదన్న డా బీఆర్ అంబేత్కర్ సూత్రీకరణను మనస్సాక్షిగా విశ్వసించి ఆ ఆశయ సాధనకోసం జీవితకాలం వెచ్చించినవాడు కాన్షిరామ్.బాబాసాహెబ్ అంబేడ్కర్ నిజమైన వారసుడు, బహుజన సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరాం వర్ధంతి పురస్కరించుకుని మంగళవారం నగరంలో బహుజనులు ఘన నివాళులు అర్పించారు.

"కాన్షిరాం" గురించి ...బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాత కాన్షిరామ్ సిక్కు చమార్ కులస్తులైన తేల్సింగ్, బిషన్సింగ్ కౌర్‌లకు మార్చి 15, 1934 పంజాబ్ రాష్ట్రంలో రోపార్ జిల్లా కావాస్పూర్ గ్రామంలోజన్మించాడు. తన 31వ ఏటనే అంబేద్కర్ రచించిన 'కుల నిర్మూలన ' గ్రంథం ద్వారా ప్రేరేపితుడయ్యాడు. తన తల్లికి ముప్పైపేజీల ఉత్తరం రాస్తూ 'ఇక నుంచి నేను కుటుంబ బాంధవ్యాలను తెంచుకుంటున్నాను. నా కోసం మీరు వెతకవద్దు' అంటూ బయటికి వెళ్లి, చనిపోయే వరకు తిరిగి ఇంటికి వెళ్లలేదు.

1984 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించాడు. 'ఒక ఓటు-ఒక నోటు' అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేశాడు. "కులాన్ని నిర్మూలిద్దాం-బహుజన సమాజాన్ని" నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాడు. నువ్వు 85 శాతం ఉండగా 15 శాతం మీద ఎందుకు ఆధారపడతావు? నడువు పార్లమెంటుకు, అసెంబ్లీకి నడువు. నీ కాళ్లమీద నీవే నడువు అంటూ బహుజనులను ఉసిగొల్పాడు. భారతదేశంలో తొలి దళిత మహిళ ముఖ్యమంత్రిగా కుమారి మాయావతిని చేశాడు.

రాజకీయాధికారమనే "మాస్టర్ కీ" సకల సమస్యలకు పరిష్కారమని భావించిన అంబేద్కర్ కలల సౌధం నిర్మించాలనుకున్నాడు కాన్షిరామ్. లక్ష్య సాధనలో సైంటిస్ట్ , సోషల్ సైంటిస్ట్ గా మారిపోయాడు..

రక్తపు బొట్టు నేలరాలకుండానే భారతదేశంలో బ్యాలెట్ పద్ధతిలో రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించాడు. "ఈ దేశానికీ కాబోయే పాలకులం, నోట్ల రాజ్యాన్ని చెరిపి ఓట్ల రాజ్యం స్థాపించడం మనకర్తవ్యం అనే స్ప ృహను కల్పించాడు."ఆత్మగౌరవం, సమానత్వం, కుల రహిత సమాజం కొరకు పోరాటం నడిపాడు. ఒక్కడిగా మొదలై, 25 మందితో మొదటి సమావేశంతో కదిలి లక్నోలో 25 లక్షల మంది ప్రజలతో బహుజన మహా సభలు నడిపించాడు. రెండు పాదాలు- రెండు చక్రాల (కాళ్లు, సైకిల్ )తో భారతదేశమంతటా పర్యటించి, సామాజిక చైతన్య ఉద్యమం నడిపించాడు. సాంస్కృతిక ఉద్యమానికి తెరలేపారు.

సామాజిక విప్లవకారులైన గౌతమ బుద్ధుడు, మహాత్మాజ్యోతిరావు ఫూలే, సంత్ రవిదాస్, ఛత్రపతి సాహుమహారాజ్, డా బీఆర్ అంబేత్కర్, పెరియార్ రామస్వామి, నారాయణగు రు, సావిత్రీబాయి ఫూలే జీవిత చరి త్రలు, వారి త్యాగాలను గురించి ప్రజల మధ్య చర్చించే వారు. దేశానికీ కావల సింది వక్తలు కాదు సమీకరించేవారు కావాలని నొక్కి చెప్పేవారు.

దళిత బహుజనుల విముక్తికి పరిష్కారం రాజ్యాధికారమేనని నమ్మాడు.

లక్ష్య సాధనకు ఉద్యోగం ఆటంకంగా ఉందని భావించి సైంటిస్ట్ ఉద్యోగం వదిలేసాడు. కరపత్రాలు చేతబట్టుకుని పల్లెలవైపు నడిచాడు. కాన్షిరామ్ గారి రాజకీయ పోరాటానికి ఢిల్లీ వేదికయ్యింది. కాన్షిరామ్ దృష్టి ఢిల్లీ పీఠం మీదనే ఉండేది. కాబట్టి సైకిల్ యాత్రలు ఎక్కడ నుంచి మొదలుపెట్టినప్పటికీ చేరుకునేది ఢిల్లీకే.

ఉద్యమానికి అవసరమైన నిధులకోసం ఉద్యోగులను సమీకరించాడు. వారితో బామ్ సెఫ్‌ను 1978లో ప్రారంభించాడు. "నీవు జన్మించిన సమాజానికి బదులుగా కొంత ఇవ్వు" అనే నినాదంతో సుమారు 20 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఉద్యోగులను సమీకరించాడు. చెప్పులుకుట్టేవారు మొదలుకొని ఉన్నతాధికారుల వరకు నెలజీతంలో నుంచి, రోజువారీ పనిలో నుండి కొంత దాచిపెట్టి ఇచ్చిన డబ్బును సమీకరించాడు. దళిత్ శోషిత సమాజ్ సంఘర్షణ సమితిని 1981లో ప్రారంభించి బహుజనులందరిని ఏకం చేసాడు. అంబేద్కర్ జయంతి రోజు ఏప్రిల్ 14 , 1984 లో బహుజన సమాజ్ పార్టీ అనే రాజకీయ పార్టీని రూపొందించి, బహుజనులకు రాజ్యాధికార దిశను కల్పించాడు.

బహుజన రాజ్యాధికారం అనే సమరంలో కార్యకర్తలు నిజాయితీ పరులుగా, ప్రజలకు విధేయులుగా ఉండాలని చెప్పేవారు. ఎప్పుడు కూడా ఎవరికి లొంగిపోకూడదని నొక్కి చెప్పేవారు.

విధేయత, లొంగిపోవడం వేరు వేరు అర్థాలు. విధేయత అనేది ప్రజలపట్ల నిబద్ధత కాగా లొంగి ఉండటం బానిసత్వం అని అనేవారు. కాన్షిరామ్ మాటలతో పాటు ఆచరణకు ప్రాధాన్యతనిచ్చేవాడు. ఈ సమాజానికి కావలసింది త్యాగధనులు అని అనేవాడు. ప్యాంటు చొక్కా వేసుకునీ, విజ్ఞానవంతులు పల్లెలకు వెళ్లి తమ సమాజమును ఏకం చేయాలనీ కాన్షిరామ్ ఆచరించి చూపించిన కాన్షిరామ్ అక్టోబర్ 9, 2006న గుండెపోటుతో న్యూఢిల్లీలో మరణించాడు.కాని ఆయన స్థాపించబడిన పార్టీలో లాబియింగ్ చెంచా గిరి విభజనకారులు చేరి ఆయన ఆత్మకు శాంతి లేకుండా చేస్తున్నారు మేలుకో బహుజన నిజమైన అంబేద్కర్ వారుసులారా మాన్యశ్రీ కాన్షీరామ్ రాజ్యధికారాన్ని మోసుకెళదాము.

# అక్రమంగా రేషన్ తరలిస్తే సహించేది లేదు



బాపట్ల రూరల్ (ప్రజాపాలన): అక్రమంగా రేషన్ తరలిస్తే సహించేది లేదని రూరల్ ఎస్.ఐ గళ్లా రవిక ృష్ణ తెలిపారు. కంకటపాలెం నుండి బాపట్లకు అక్రమంగా తరలిస్తున్న 57 బస్తాలు సుమారు 27 క్వింటాలు రేషన్ బియ్యంను తనిఖీ చేసి పట్టుకున్నారు. వాహనాన్ని సీజ్ చేసి డ్రైవర్ వేమూరు రత్న కిషోర్ ను అదుపులోకి తీసుకున్నామన్నారు. దీని పై కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇందులో ఇంకా ఎవరికైనా సంబంధం ఉంటే వారిని కూడా అరెస్ట్ చేయడం జరుగుతుందన్నారు.

సూర్యలంక తీరానికి వచ్చే వారు జాగ్రత్తలు పాటించాలి

దసరా సెలవలు ద ృష్ట్యా సూర్యలంకకు వచ్చే భక్తులకు రూరల్ ఎస్.ఐ గళ్లా రవిక ృష్ణ కొన్ని సూచనలు చేశారు. ముఖ్యంగా మద్యం సేవించి స్నానం చేయారదన్నారు. అలాగే లోతుగా పోయి ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దన్నారు. చిన్నపిల్లలు పట్ల తగు జాగ్రత్తలు వహించాలన్నారు. అలాగే టూ వీలర్ పై వచ్చేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. వాహన పత్రాలు కలిగిఉండాలన్నారు. వాహన తనిఖీలు కూడా ముమ్మరం చేస్తామని చెప్పారు.

# వివాదం పరిష్కారానికి రంగంలోకి నాయకులు



మచిలీపట్నం, ప్రజాపాలన:- మచిలీపట్నం ఫైర్ స్టేషన్ ఆవరణలో కొంత మంది పేదలు బడ్డీ కొట్టు పెట్టుకుని బ్రతుకుతున్న సందర్భంలో ఇక్కడ ఫైర్ డిపార్ట్మెంట్ పెట్రోల్ బంక్ నియామకం కొరకు మురుగునీటి కాలువ మీద ఉన్న బడ్డీ కొట్టు లను తొలగించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది, బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో శాసనమండలి సభ్యులు బచ్చుల అర్జునుడు, చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, మంగళవారం బడ్డీ కొట్టు యజమానులను పిలిపించి ఫైర్ సిబ్బంది కూర్చోబెట్టి వివరించగా ఆ బడ్డీ కొట్టుల మధ్య ఉన్నటువంటి గ్యాప్ సమకూర్చి దగ్గరకు జరిపి అలాగే ఆ బడ్డీ కొట్టులో ఒక్కొక్కరికి రెండు మూడు షాపులు ఉన్నటువంటి సమాచారాన్ని తెలుసుకొని మూడు రెండు షాపులు ఉన్నవారికి ఒక షాపు కేటాయించి మిగిలిన వారికి ఎవరికీ అన్యాయం జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో బులయ్య, ముడా చైర్మన్ బూరగడ్డ వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక భారతదేశంలో బాష్ హెూమ్ అప్లయెన్సెస్



విజయవాడ,అక్టోబర్ 9: ఉన్నత నాణ్యత జర్మనీ ఇంజనీరింగ్ కు చెందిన అతిపెద్ద గ ృహపయోగ వస్తువులను ఉత్పత్తి చేస్తున్న బ్రాండ్ బాష్ హెూమ్ అప్లయేన్సేస కాగా భారతదేశం లో టాప్ లోడర్ వాషింగ్ మిషన్ లో విడుదల చేయడం ద్వారా ప్రపంచంలో ఇక్కడా విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. తన అప్లయన్సెస్ ఉత్పత్తుల శ్రేణి నుంచి భాష్ సామూహిక ప్రీమియం వలయానికి సేవలందిస్తూ మరియు భారతదేశంలో ఫ్రంట్ లోడ్ విభాగంలో అగ్రగామిగా ఉంది. టాప్ మోడల్ వి డు ద ల తో జర్నీ సాంకేతిక బ్రాండ్ ఇప్పుడు ధరల వలయంలో వినియోగదారులను ఆకర్షించేందుకు వచ్చింది. నేడు భారతదేశం అత్యంత ప్రగతిశీల ఆర్థిక వస్తుంది కలిగి ఉండి మరియు వినియోగదారులు కొనుగోలు చేసే నిర్ణయాలు ఫ్యాషన్ గా ఉన్నాయి అంటే వస్త్రాలు మాత్రమే కాదు వ్యక్తిగత ప్రత్యేకత అభివ్యక్తీకరించె మార్గం. వినియోగదారులు ఎదుర్కొనే సవాళ్ల లో ఏంటంటే వస్త్రాలను వాషింగ్ మిషన్ లో వేస్తే ఒక్క ఉతికే పాడవుతాయనిఅవుతాయని భావిస్తున్నారు. వస్త్రాలను చేతితో ఉత్తు కుంటారు. అయితే సమయంసరిపోని నేపథ్యంలో ఇది సాధ్యం కాదు. ఈ దిశలో వినియోగదారులు ధరించే మరియు వాటిని సంరక్షించుకునే వస్త్రాల ఎంపికలో మార్పులు వచ్చాయి లాండ్రీ పండితుల కోసం భాష ఈ మార్పును గ్రహించి గత ఈ సమస్యను ఫ్యాషన్ వస్త్రాలు నాణ్యతలో రాజీ పడని పరిపూర్ణత ఫలితాల భరోసాను అందిస్తుంది. వాషింగ్ మిషన్లు లో వినియోగించే వారి సంఖ్య భారతదేశంలో 9% ఉంది .రానున్న సంవత్సర కాలంలో టైపు మరియు నగరాలలో ఎక్కువ సంఖ్యలో భావిస్తున్నారు . లాంటి నిపుణుల కోసం భాష వారి సాంకేతికత ఫ్రంట్ లో లోడింగ్ మెషిన్ వాషింగ్ విభాగంలో విజయంతమైన ఫలితాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంలో మాట్లాడిన బి సి హెచ్ హౌస్ హెూల్డ్ అప్లయెన్సెస్ మేనేజింగ్ డైరెక్టర్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శ్రీవత్సవ మాట్లాడుతూ భారతదేశం లో టాప్ లోడర్ ల విడుదలను ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. వినియోగదారులు తమ వస్త్రాలను గురించి ఎదుర్కొంటున్న సవాళ్లను మరియు ఫ్యాషన్ తో ముందంజలో తోడ్కొని వెళ్లేందుకు బష్ టాప్ లోడర్ ల అత్యుత్తమ ఆవిష్కరణకు పరిష్కరణలు అందిస్తాయని మేం విశ్వసిస్తున్నామని తెలిపారు . మా అన్ని ఉత్పత్తులు ఆవిష్కరణ దక్షత అడ్డంకులు లేని జీవన శైలికి సులభ వినియోగాన్ని అందించేలా ఉన్నాయి. అత్యుత్తమ నాణ్యత ఉత్పత్తులు మరియు సేవలు అందించే ఉత్పత్తులని మేము కోరుకుంటున్నాం అన్నారు. పది సంవత్సరాలు గ్యారెంటీ తో కూడిన మ ృదువైన ఫోల్డింగ్ 10 సంవత్సరాల వారంట వస్త్రాలకు హాని కలిగించకుండానే ఇన్నోవేటివ్ డిజైన్ మరియు డైనమిక్ వాటర్ ఫ్లో మొదలై నిన్ని ఉన్నాయన్నారు. ఆరు రంగులో లభిస్తుందన్నారు.

# స్విమ్మింగ్ పోటీలలో వాగ్దేవి విద్యార్థి ప్రతిభ



నరసరావుపేట, ప్రజాపాలన : ఏపీ సీఎం కప్ స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలో జరిగిన అండర్-17 స్విమ్మింగ్ పోటీలలో స్థానిక వాగ్దేవి జూనియర్ కళాశాలకు చెందిన చుండు వెంకట నాగేంద్రబాబు మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన నాగేంద్రబాబును కళాశాల డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, మద్దుల కోటేశ్వరరావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్, పాశం కృష్ణారావు, వ్యాయామ ఉపాధ్యాయులు మద్దాల సైదారావులు అభినందించారు.

# పారిస్‌లో పీపీ రెడ్డి జన్మదిన వేడుకలు..!



హైదరాబాద్ : పీపీ రెడ్డి జన్మదిన వేడుకలను ప్రపంచంలో అత్యంత సుందర నగరం పారిస్‌లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈఫిల్ టవర్ బ్యాక్ డ్రాప్‌గా చేసుకొని ఈ వేడుకలను నిర్వహించారు.. ఆ ప్రదేశంలో కుటుంబ సభ్యుల కేరింతల నడుమ గోల్డ్ కేక్‌ను కట్ చేశారు. ఫ్రెంచ్ ఆహార ప్రదార్థాలతో అతిథులకు విందు ఏర్పాటు చేశారు. రాయల్ ఆర్టిస్టులతో కచేరి, బాణాసంచా నడుమ ఈ వేడుకలు అత్యంత నేత్ర పర్వంగా జరిగాయి. పీపీ రెడ్డి జన్మదిన వేడుకలతో పాటు ప్రణవరెడ్డి పదిహేనవ జన్మదిన వేడుకలను కూడా నిర్వహించారు. పీపీ రెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులు కలకాలం గుర్తుంచుకునేలా ఈ వేడుకలను నిర్వహించారు.

## రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 279ని తక్షణమే రద్దు చేయాలి

### బి.సి సంక్షేమ సంఘం ఏరియా కార్యదర్శి ఆరాధ్యుల డిమాండ్.



చిలకలూరిపేట: (ప్రజా పాలన) మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బి.సి సంక్షేమ సంఘం ఏరియా కార్యదర్శి ఆరాధ్యుల రామక ృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు ప్రమాదకరమైన జీవో నెంబర్ 279నీ తక్షణమే రద్దు చేయాలని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై గత ఐదు రోజుల నుంచి ఆందోళన చేస్తున్నారని వారికి మద్దతుగా బీ.సీ సంఘం ఉంటుందని తెలిపారు. సమ్మెను నీరుగార్చేందుకు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అధికారుల ద్వారా ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు తీర్పునకు అనుకూలంగా పనికి సమాన వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ప్రస్తుతం పారిశుద్ధ కార్మికులకు ప్రభుత్వం 11 వేల రూపాయలు ఇస్తుందని, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా ఆవేతనం సరిపోవడం లేదని తెలిపారు. ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తే ప్రజలకు పారిశుధ్యం వలన అనారోగ్యం ప్రబలే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కార్మికులకు చర్చలకు పిలిపించి వారి డిమాండ్లను పరిష్కారం చేయాలని రామక ృష్ణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## చలమారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట: (ప్రజా పాలన) నెల్లూరు జిల్లాలో ప్రమాదవశాత్తు పెన్నా నదిలో పడి మరణించిన చిలకలూరిపేట నివాసి అయిన చలమారెడ్డి కుమారుడు చంద్ర రెడ్డి కుటుంబాన్ని మంగళవారం వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి రాజశేఖర్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి భౌతిక గాయానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సోమేపల్లి సురేష్, కొండవీటి ఆంజనేయులు, నిడమానూరు హనుమంతరావు తో పాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ముస్లింల అభివృద్ధిని మరిచిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు :జలీల్




విజయవాడ,అక్టోబర్9: ముస్లింల అభివ ృద్ధిని ప్రభుత్వాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర షేక్ జలీల్ విమర్శించారు. మంగళవారం స్థానిక ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన అనంతరం ముస్లింలు తోఆకలితో అల్లాడి పోతున్నారని, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా,రాజకీయ పరంగా వెనుకబడి ఉన్నారని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముస్లిం అభివ ృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు ఉర్దూ అకాడమీ ద్వారా పేద విద్యార్థులకు మరియు స్కాలర్షిప్పులు కంప్యూటర్ గాని ఒక్కరికి ఇచ్చేవారనిఅన్నారు. నేడు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా నిధులు ముస్లింలకు అందని పరిస్థితి ఉందని ఆయన అన్నారు. వక్ఫ్ బోర్డ్ భూములు లక్ష 37 వేల ఎకరాలు ఉందని ఆయన అన్నారు. ఓ పక్కన జీవనోపాధి లేక,ఇండ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు గురవుతున్నార ఆయన అన్నారు. రాష్ట్ర క్యాబినెట్ లో ముస్లింలు లేకపోవడం చాలా బాధాకరమన్నారు రానున్న ఎన్నికల్లో నవరంగ్ కాంగ్రెస్ పార్టీని ముస్లిములు,క్రైస్తవులు మన ఓట్లతో మనమే అధికారం చేపట్టాలని 2019 పార్టీని బలోపేతం చేయాలని కోరారు. భారత రాజ్యాంగం కొరకు ఓటు అనే ఆయుధంతో టిడిపి ప్రభుత్వాన్ని ఒక్క ఓటు కూడా వేయవద్దని కోరారు. నవరంగ్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్మా అహమ్మద్ బాషా మాట్లడుతూ రాష్ట్రంలోనే వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ అసాధ్యమవుతుందని విశాఖపట్నం తిరుపతి మరియు విజయవాడ లో కమిషన్లు ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ నేటి వరకు వక్ఫ్ మిషన్ రేట్లుఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వాల అశ్రద్ధ పడుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా అల్లా పేరున దానంగా ఇచ్చిన కోట్ల రూపాయల వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం వెంటనే స్పందించి విశాఖపట్నం తిరుపతి మరి విజయవాడలో వక్ఫ్ రేట్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వక్ఫ్ ఆస్టర్ పై మేనేజ్మెంట్ చేస్తున్న ముతవల్లిలకు,ముజవర్లు లకు వంశపారంపర్యంగా వస్తున్న విషయాన్ని గమనించాలని, చట్ట విరుద్ధంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ అనుచితంగా తొందరపాటుతనంతో తీసుకున్న నిర్ణయాలతో ముస్లిం సమాజంలో అల్లకల్లోల పరిస్థితి ఏర్పడడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని విజయవాడ భవానిపురం హజరత్ గాలిబ్ షాహీద్ ఆవులియా గారి పవిత్ర దర్గా ఆస్తులు ఇప్పటికే గౌసియా కమిటీ పేరుతో ఐరన్ యాడ్ హెచ్ బి కాలనీ పేర్లతో అన్యాక్రాంతమవుతున్నాయి వాటన్నిటినీ రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ అబ్దుల్ అన్సారి బేగ్ రాష్ట్ర రాజధాని నగరం గుంటూరులో నమాజ్ చదవడానికి ఈద్గ లేక లక్షల సంఖ్యలో ముస్లింలు జనాభా ఇబ్బంది పడతారని నేటికీ పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లెదన్నారు. గుంటూరు చుట్టుపక్కల 5 ఎకరాల భూమి తీసుకొని ముస్లింల కొరకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఐదు ప్రధాన కార్యదర్శి అహ్మద్ భాషా జిల్లా ఇంచార్జ్ ఆరిఫ్, సాబ్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్మికుల రాస్తారోకో



నరసరావుపేట, ప్రజాపాలన : జీఓ 279ని రద్దు చేయాలని కోరుతూ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు పారిశుద్ధ్య కార్మికులు పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయం ఎదుట మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయుసీ ఏరియా కార్యదర్శి ఆలూరి రమణయ్య మాట్లాడుతూ జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సీపీఐ ఏరియూ కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జీఓ 279ని రద్దు చేయాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కాసా రాంబాబు మాట్లాడుతూ మున్సిపల కార్మికుల జేఏసీ పిలుపు మేరకు నిరవధిక సమ్మె చేపట్టామని, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కానీ, మున్సిపల్ అధికారులు కానీ కార్మికులను చర్చలకు పిలవలేదన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆర్టీసీ నాయకులు రామారావు శిబిరాన్ని సందర్శించి సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు చిన్నపరెడ్డి, పారిశుద్ధ్య యూనియన్ నాయకులు జక్రం, డేవిడ్, దీనమ్మ, ఏసు, సిలార్, సాల్మన్, రాజు, కోటేశ్వరమ్మ, బూదాల మేరి, కుర్ర లలిత, యాకోబు, ఏసు, దేవయ్య, యోహాను తదితరులు పాల్గొన్నారు.

## సాతులూరులో రావాలి జగన్.. కావాలి జగన్ కార్యక్రమని విజయవంతం చేయండి

### ముఖ్యఅతిథిగా లావు క ృష్ణ దేవరాయలు, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వైసీపీ సమన్వయకర్త విడుదల రజిని



చిలకలూరిపేట:( ప్రజా పాలన) నాదెండ్ల మండలంలోని సాతులూరు గ్రామంలో రావాలి జగన్.. కావాలి జగన్ కార్యక్రమం జరుగుతుందని వైసీపీ సమన్వయకర్త విడుదల రజిని మంగళవారం పాత్రికేయులకు తెలిపారు. ఈ కార్యక్రమం కనపర్రు రైల్వే గేటు నుండి యాత్ర కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సరావుపేట పార్లమెంట్ నియోజవర్గ సమన్వయకర్త లావు క ృష్ణ దేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వస్తున్నారని కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా ముందు తీసుకెళ్లాలని ఆమె పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు ఎక్కువ మంది పాల్గొనాలని

## ద్విచక్రవాహనంపై నుండి పడి మహిళకు గాయాలు



ప్రజాపాలన న్యూస్ కురిచేడు ద్విచక్ర వాహనంపై వెళ్తు జారిపడి మహిళకు కాలికి గాయమైన సంఘటన కురిచేడులో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే బోయల దేవమ్మ బోధనంపాడు గ్రామము నివాసి. ఆమె గుంటూరు వెళ్లేందుకు కురిచేడులోని రైల్వే స్టేషన్‌కి ద్విచక్ర వాహనంపై వెళుండగా తన చీర చెంగు చక్రంలో చుట్టుకొని వాహనంపై నుండి జారిపడగా ఆమెకు కాలు విరిగింది. వెంటనే స్థానికులు స్పందించి హుటాహుటిన ప్రథమ చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనతంరం మెగైన వైద్యం కోసం వినుకొండ తరలించారు.